1. గలిబిలి గలిగె నొకప్పుడు – శిన్యారు బాబెలు కట్టడము కట్టునప్పుడు = పలుకు భాషయు నొక్క టైనను – పలువిధములగు భాషలాయెను – నలుదెసలకును జనులు పోయిరి – కలువరి పై కలిసికొనిరి ॥యెంత॥

2. పావనుండగు ప్రభువు మనకొఱకై – యా సిలువమీఁద చావునొందెడు సమయమందున = దేవుఁడా నా దేవుఁడా నన్నేల చెయివిడిచితివి యనియా – రావముగ మొఱబెట్టెను యె – హోవయను దన తండ్రితోను ॥ఎంత॥

3. అందు దిమిరము క్రమ్ము గడియయ్యె – నా నీతి సూర్యుని నంత చుట్టెను బంధకంబులు = నిందవాయువు లెన్నో వీచెను – కందు యేసుని యావరించెను – పందెముగ నొక కాటువేసెను – పాత సర్పము ప్రభువు యేసును ॥ఎంత॥

4. శాంతమాయె నటంచుఁ బలుకుచును – ఆ రక్షకుఁడు తన – స్వంత విలువగు బ్రాణమును వీడెన్ = ఇంతలో నొక భటుఁడు తనదగు – నీటెతోఁ ప్రభు ప్రక్కఁ బొడువఁగ – చెంతఁజేరెడి పాపులను ర – క్షించు రక్తపు ధారఁ గారెను ॥ఎంత॥

– ముంగమూరి దేవదాసు

## 208 క్రీస్తుని యాశ్చర్యమైన మరణము

రా – ముఖారి (చాయ : చూడరే క్రీస్తుని) తా – త్రిపుట

[1]హర్షమే యెంతో హర్షమే – క్రీస్తును కార్యము – హర్షమే యెంతో హర్షమే = హర్షమే తద్భక్తవరులకు – నద్భుతంబగు యేసు క్రియలా – కర్షమై హృదయంబు నందలి – కలుషముం ధ్వంసింపఁజేయు ॥హర్షమే॥

1. [2]ఆర్యుఁడై భాసిల్లు మన ప్రభు – నార్త ధ్వనితో జీవమీయఁగ = సూర్యరశ్మి దొలంగి [3]యిరలై [4]క్షోణియును గంపంబు నొందుట ॥హర్షమే॥

2. మారణముఁ దానొందునయ్యెడ – మంగళముగా మృతులనేకుల్ దారుణిం జీవించి మఱలను – దామెరుసలేమందుఁ జొచ్చుట ॥హర్షమే॥

[1]సంతోషమే. [2]పూజ్యుడై. [3]చీకటియై. [4]భూమి.



3. పొరిపొరిం గాసించు చొక త – స్కరుఁడు వధ్యాస్తంభమున న = నర్మువ కోస్వామియన న్ప్రభు – కరుణతో మోక్షం బొసంగుట ॥హర్షమే॥

4. ఏలి [1]కనువిడ సాలమోన్సూ – పౌలు నా దేవాలయపు తెర = జీలిపోవను రెండుగా జన – జాల మాశ్చర్యమునఁ బొందుట ॥హర్షమే॥

5. సిలువపై యేసున్ శపించిన – ఖలులకై దేవునిఁ బితాయని = పిలిచి వీరింగావు మంచును – ప్రేమతో జీవంబు విడుచుట ॥హర్షమే॥

6. నెయ్యమున విభుఁ దేసునాథుం – [2]డి య్యరులకై ప్రాణమీయఁగ = ప్రయ్యలాయె ధరాధరంబులు – నయ్యరాతులు భీతినొందుట ॥హర్షమే॥

7. కీటకముతో సాటి యగునా – ఘాటమగు పెనుబాటులెల్ల = మాటికిని దామీట నేనిఁక – మేటి జీవకిరీట మొందుట ॥హర్షమే॥

– మిక్కిలి సమూయేలు

## 209 యేసుక్రీస్తు మరణావస్థ ధ్యానము

రా – ముఖారి (చాయ : ఈయన యేసు రక్షకుఁడు) తా – అట

నా కొఱకుఁ జనిపోయి నాఁడ – ఆద – యాకరుండిరు [3]వంక దొంగలతోడ ॥నా కొఱకు॥

1. ఆలకింపగను మనసార – నాకు – [4]నానదే యా దయామృత సారధార – భూలోకమునఁదనివిఁ దీర – నిట్టి – పుణ్యాత్ము నేమఱక – పూజింతు [5]మీర ॥నా కొఱకు॥

2. కన్న తలిదండ్రులకు నైన – యింత ఘన [6]వత్సలత నేఁ – గల్గుటంగాన – విన్నదియులేదు చెవులూన – స్వామి – విక్రయంబై కొర్త – వేదనలతోను ॥నా కొఱకు॥

3. కీటకమువంటి ననుఁ బ్రోవ – సొంత – [7]కీలాలమర్పించి – [8]ఖేదపడిచావ – [9]వాటమా తన కిటులఁ గావ – నేను – వర్ణింపఁ గన్నీరు – వరదలైపోవ ॥నా కొఱకు॥

[1]ప్రాణము. [2]శత్రువులకు. [3]ప్రక్కల. [4]త్రాగు. [5]ఎక్కువగా. [6]ప్రేమ. [7]నెతురు, నీళ్లు [8]దుఃఖము. [9]తగునా.